# ఎర్ర పెన్ను

పవిమిపముక్కల
లక్ష్మణరావు

మా ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలయి పోయాయి. నేను ఫలితాల కోసం జయాపజయాల టగ్ ఆఫ్ వార్ మధ్య ఆత్రుతతో ఎదురు చూస్తున్నాను. ప్యాసయితే ఎంత బాగుంటుంది! చక్కగా కాలేజీలో చదవవచ్చు. స్కూలులో లాగ ప్రొద్దున మూడు గంటలు, సాయంత్రము రెండు గంటలు చెదలు పట్టేదాకా కూర్చోకుండా చక్కగా మధ్య మధ్య లీజరువుంటుందిట. అటెండెన్సు వేసి కాని మన యిష్టము వచ్చినప్పుడు వెళ్ళిపోవచ్చుట. ఎవరన్నా లెక్చరరు రాకపోతే ఆ గంట, స్కూలులో లాగ ఎక్స్ట్రా వర్క్ తీసుకోకుండా వదిలి పెట్టేస్తారుట. స్కూలులో వలె బెంచెక్కించటం, పేము బెత్తంతో కొట్టటం (నేనెప్పుడూ ఇలాంటి "గౌరవం" పొందలేదు లెండి) ఏమీ వుండవట. ఒక్కొక్కప్పుడు కుర్రాడే ఎదురు తిరిగి మాష్టర్ని కొడతాడట (అయితే వాడు కొన్ని సంవత్సరాలు చదువుకి తర్పణం వదిలే షరతు మీదనే లెండి!)...ఇంకా ఎన్నో.

మా రిజల్ట్సు ఒకరోజు ముందరగా మేము చదువుకున్న స్కూలుకి వస్తాయిగదూ, అందుకని ఇంకో నాలుగయిదు రోజులలో రిజల్ట్సు పేపర్లో పడతాయనగా నేను రోజూ మా స్కూలుకి వెళ్ళి తిరిగి వస్తున్నాను.

ఒకరోజు నేను, మా మావయ్య (నాకన్నా చిన్నవాడే లెండి) మా స్కూలికి వెళ్లాము. పెన్నంటే మంచిదని సమయానికి నా పెన్ను దొరకక పోతే మానాన్నగారి ఎర్ర పెన్ను తీసికొని వెళ్లాను, మానాన్నగారికి తెలియకుండా. మొదట పార్కరుపెన్ను తీసికెళ్దా మనుకొన్నాను. కాని ఆ పెన్నే బాగుందని దాన్నే తీసికొని వెళ్ళాను. అదీ ఒకందుకు మంచిదే అయింది!

మా హిందూ హైస్కూలికి వెళ్ళాలంటే మా [illegible]నుండి కాలేజీలో నుండి వెళ్ళాలి. ఎందుకంటే అవి రెండూ ము[illegible] మొగుడు

## ★ పాండిత్య పరీక్ష ★

వారై అప్పన్నశాస్త్రి నోటినుండి ఏమిమాటవచ్చునో యని చెవులు రిక్కించుకొని వినుచుండిరి. వెంటనే అప్పన్న "కిం" "లేదు" "కం" లేదు మాబాల్లెద్దు-కొమ్ము నీకొమ్ములో ధమ్" అని కూర్చొని యున్న రామశాస్త్రిని క్రింద పడవైచి వక్షస్థలముమీద కొమ్మును గ్రుచ్చినటుల హంగామా చేయడం మొదలెట్టెను. సభాసదులు వివాదమంటే ఏమిటో తెలియక పోవుటచే మాపండితుడే గెలిచాడని చప్పట్లు చరిచారు. రాజుగూడ "శెహబాస్" అప్పన్నా!" అని ధైర్యపరిచెను.

తరువాత రాజు సభను నిశ్శబ్దపరిచెను. క్రిందనున్న రామశాస్త్రి "బ్రతికుంటే బలుసాకు తినొచ్చు. నిజంగా వీడు చంపేటట్లు ఉన్నాడు" అని తలంచి మీపండితుడే గెలిచాడు అని అరిచెను. అప్పన్న విజయగర్వంతో లేచి రాజుగారొసంగిన పారితోషికములను గొని రాజువొద్ద సెలవుగైకొని సంతోషాశ్చర్య సంభ్రమ మానసుడై త్వరత్వరగా రాజసభనుండి బయటికి వచ్చెను. రామశాస్త్రిని ఆవిధంగా అల్లరి చేశాడే గాని అప్పన్న "ఆ పెద్దబ్రాహ్మణ్ణి కష్ట పెట్టానే" అని విచారంతో, ఇంటికి పోతున్న రామశాస్త్రి వద్దకు పోయెను. "రామశాస్త్రిగారూ! మీరు నన్ను క్షమింప వలయును. నాకు సంస్కృతము రాదు. నేనీవిధముగా చేయక పోయినట్లయిన నా జీవనోపాధి కాస్తా పోయి యుండెడిది. కాన దానిని మనసునందుంచుకొనవద్దని నా ప్రార్థన. మీరు రాజుగారివద్దకుపోకుండ నేరుగా నావద్దకే వచ్చినట్లయిన నేను మిమ్ముల గురించి ప్రభువుకు విన్నవించి ఏదైనా ఇప్పించెడి వాడిని. గడచిన దానికి చింతించినను ఫలము లేదు. కాన దయయుంచి ఈ పారితోషికములను గొనిపోవుడు" అని అప్పన్న తనకు రాజొసంగిన పారితోషికములో సగము రామశాస్త్రికి కానుకగా సమర్పించుకొనెను. ఆ ఆపదను తప్పించుకొని అప్పన్నశాస్త్రి హాయిగా కాలము గడుపుచుండెను. ★

(హైస్కూలు. అది ముందుపుట్టింది కాబట్టి,) పడుచుపెళ్లాం లాగున కలిసే వున్నాయి. అందుకనే "హిందూ కాలేజీ హైస్కూలు" అని అన్యోన్యతను రూపించేదిగా పేరు పెట్టారు.

సెలవ రోజుల్లో కాలేజీగేటు మూసివుంటుంది. అందుకని నేను, నాతరువాత మా మామయ్య ఇనుపగేటు దూకి కాలేజి ఆవరణలో ప్రవేశించాము. పరీక్షకూడ అలా దాటితేనే కాలేజీలో ప్రవేశించే అర్హత కలుగుతుందిగా మరి! స్కూలుకి వెళ్ళి అక్కడ కొంతసేపు కూర్చుని ఇవ్వాళ రిజల్ట్సు రావని నిర్ధారణ చేసికొని ఇంటికి తిరిగి వచ్చాము.

ఇంటికివచ్చి కాసేపు విశ్రాంతి తీసికొందామని కూర్చుంటే మా నాన్నగారు "వుత్తరం వ్రాయాలి పెన్ను తీసికొని రారా" అన్నారు. అప్పుడు గుర్తొచ్చింది నేను తీసికొని వెళ్లిన పెన్ను సంగతి. అనుమానంతో వెళ్ళి నా జేబులో చూసుకొన్నాను. పెన్ను లేదు! బేజారైపోయాను. బహుశ వస్తుంటే దోవలో పడుంటుందని ఊహించి, మానాన్నగారికి ఆయన జేబులో పార్కరుపెన్ను యిచ్చి, చొక్కా వేసికొని గబగబా పరుగెత్తాను. చప్పున వెళ్తే దొరుకుతుందన్న ఆశకొద్దీ దోవవెంబడితే వెతుక్కుంటూ వెళ్లాను. అందులో కాలేజీ మాయింటికి దగ్గఱ అవటం వల్ల వెతకటం అంత ప్రయాస కాక పోయింది.

నేను నడచిన దోవంతా జాగ్రత్తగా చూసుకుంటూ వెళ్తున్నాను. ఈ "జాగ్రత్త" అనేది ముందే వుంటే ఇంత శ్రమ పడాల్సిన అవసరంవుండేది కాదుగా. కాని, చేతులు కాలింతర్వాత ఆకులు ముట్టుకుంటే ఏం లాభం! అందులో మధ్యాహ్నం నిద్దర పోవటం అలవాటు మూలాన నాకు నిద్దర కూరుకు వస్తోంది. కాని దానికి కొంచెముసేపు అడ్డు కట్ట వేశాను. మా మామయ్యన్నా వుంటే వెతకటంలో కొంచెము సాయం చేసేవాడు. కాని ఆలోందరలో వాడిని పిలవకుండా వచ్చేశాను. ఒకవేళ పిలిస్తే, మానాన్న గారు "ఎండవేళ మళ్ళీ యిప్పుడెక్కడికిరా" అంటే గుట్టు బయట పడ్డదంటే తర్వాత పడే అతీంతలు యిప్పుడే వచ్చాయి. ఒకవేళ పెన్ను మళ్లీ దొరికితే! అందువల్ల నేనొక్కణ్ణే బయలుదేరాను. ఎండ ఎక్కువవటం వల్ల కాలేజీ ఆవరణలో మానవ సంచారం అంతగా లేదు. అదీగాక, గేటు వేసి వుండటంచేత ఎవ్వరూ అటునుండి రావటం లేదు.

నే నడుగిడిన స్థలాలు, నే సందర్శించిన క్షేత్రాలు, అన్నీ మళ్లీ ఒక్కసారి రివిజిట్ చేశాను. క్షేత్రాలేవిటంటే, కాలేజీలోవున్న రెండు నేరేడు చెట్లు. మేమిద్దరం చల్లగా వుందని ఎక్కువసేపు అక్కడే కూర్చున్నాము. ఆ! కూర్చున్నామా...అబ్బే...ఎగిరి రాళ్లతో నేరేడుపండ్లు కొట్టుకున్నాము. అదొక్కటేనా ...కాదు...నేరేడు పండ్లు మా మామయ్య కొడుతుంటే వాడికి దొరకకుండా నేనే తీసికొని పరుగెత్తాను. అప్పుడు వాడు నావెంట వచ్చాడు. నేను వాడిక్కి బాడ్మింటన్, వాలీబాల్ మొదలైన కోర్టులన్నీ తిప్పాను. (చివరకు వాడిపండ్లు వాడికిచ్చేశాను లెండి.) బహుశ ఆ పరుగెత్తటంలోనే ఎక్కడో జారిపోయి వుంటుంది. ఒక్కటొక్కటే అన్నిచోట్లు వెతికాను. కాని, ఎక్కడా కనిపించ లేదు. అక్కడెవరో ఇద్దరు, ముగ్గురు బుడ్డాళ్లుంటే వాళ్ళిద్దరినీ తంతానని భయపెట్టాను. వాళ్లు "మాకు తెలవదు బాబో మేమిప్పుడే వచ్చాము" అంటూ గోలపెట్టారు. ఇవన్నీ దొంగఎత్తు లనుకొని "చెప్తారా చెప్పండి. లేకపోతే, మిమ్మల్ని పోలీసుల కప్పగిస్తా" అని భయపెట్టాను. వాళ్లప్పటికీ "మాకు తెలియద" న్నారు. విసుగెత్తి వాళ్లను వదిలేశాను. వదిలిందే తడవుగా జారిపోయిన లాగూలు పైకెగలాక్కుంటూ మళ్లీ వెనక్కి చూడకుండా అదేపరుగు పెట్టారు. తరువాత తాపీగా అన్నీ వెతికాను. ...లాభంలేక పోయింది. ఇక దానికి నీళ్ళొదులుకొని పోయినందుకు సానుభూతి పూర్వకంగా అక్కడ వరండాలో కూర్చొని విచారించటం మొదలెట్టాను.

పెన్ను పోయింది. నాదిపోయినా నాకింత చింతవుండదు. ఆపెన్ను మానాన్నగారు మద్రాసునుండి తెప్పించుకొన్నారు. అది లేత గులాబీ రంగు పెన్ను. చూడ ముచ్చటగా, చక్కగా మానాన్న గారికి వ్రాయటానికి అచ్చొచ్చింది. నాకు కూడా అదే చాలా బాగుండటంచేత అరడజను సార్లు

# ఎర్రపెన్ను

మాత్రం నేను స్కూలికి తీసికొని వెళ్లాను. మా క్లాసు పిల్లలందరూ దానిని ఆత్రుతతో చూస్తుంటే నేను గర్వంతో మామూలుకంటె అయిదంగుళాలు ఎక్కువ ఎదిగినట్టుగా వుండేది. దానిని ఎప్పుడూ క్లాసుకి తీసికొని వెళ్దామని ప్రయత్నించే వాణ్ణి. కాని, మా నాన్నగారు దాన్ని వదిలిపెట్టి ఒక్కక్షణం వుండేవారు కాదు. తన్నుతప్ప కడమ వాళ్ళనెవర్ని ముట్టనిచ్చే వారు కాదు. నన్నైనా ఎక్కువ సార్లు తీసికో నిచ్చేవారు కాదు. దానిమీద ఆయన పేరు చెక్కించుకొని, దానిని మా జాగిలాయి "జయంతి" తో తుల్యంగా చూచేవారు. దానిగొప్పతనం ఇంతకంటె ఎక్కువగా చెప్పలేను. మిగతాదంతా మీరే ఊహించుకోండి! నేను దాన్ని చాల తక్కువసార్లు తీసికొని వెళ్ళినా దిష్టి తగిలి పోయింది.

అందుకనే నేను ఎస్. ఎస్. ఎల్. సి. దాకా మంచి పెన్ను (నాలుగురూపాయల పైది) కొనలేదు. పెన్సిళ్ళే ఎక్కువ వాడే వాణ్ణి. సంవత్సరానికి పావుడజను పెన్నులు, వేళ్ళమీద లెక్కడాటి పోయినన్ని (అరిగి పోయినవి గాక) పెన్సిళ్ళు పోయేవి. అందులో నాపెన్నులు గాక ఇతరుల పెన్ను తీసికొని వెళ్లినపుడే అది పోవటం ఒక గొప్ప విశేషం. ఎక్కువగా ఆటల్లో, ఒక్కొక్కప్పుడు పోస్టాఫీసులో ఎవరికోయిచ్చి మరచి పోవటం, ఇలా ఎన్నో పోతుండేవి. అందువల్ల మా నాన్నగారు స్కూలు ఫైనలుకు వచ్చేదాకా మంచిపెన్ను కొనలేదు. నేనూ కొనమని అనలేదు. అలా యింకెంతో కాలం జరగదు లెండి. ఎందుకంటే నేను ఎస్. ఎస్. ఎల్. సి. ప్యాసయితే మా నాన్నగారు పార్కరు (పెద్దసైజు) కొనిపెడ్తా నన్నారు. మరి అదికూడా పోదా అంటే, కాలేజీలో చేరిన తర్వాత ఇప్పటి చిన్నతనపు చేష్టలు మాని "పెద్దమనుష్యుల" తరహాగా వర్తించాలిగా మరి. వంట్లోను మడతలు నలగకుండా, క్రాఫింగు చెదరకుండా, ముఖం వాడకుండా, గంతులు వేయకుండా వున్నప్పుడు జేబులోవి పోవడానికి ఆస్కార మెక్కడిది?

మనం ఏదన్నా వస్తువు పోగొట్టుకున్నప్పుడు దాని డబ్బువిలువ నంతగా లెక్కచెయ్యము. ఒక బంధువు పోతే ఆ వియోగంవల్ల ఎలా దుఃఖిస్తామో, మనసులోని భావాలను తెలిసికొని వానిని ఆచరణలో పెట్టే మంచి భార్యలా వుండే పెన్ను పోయినా, కంటికి మరో రెప్పలాంటి కళ్ళజోడు పోయినా, అలాగే విచారిస్తాము. ఇప్పుడు నావిషయం (నేను దానిని కొద్దిసార్లు మాత్రమే వాడినా) అలాగే వుంది. మరి మానాన్నగారికిది తెలిస్తే ఆయన కింకా మోత "ఇది" గావుంటుందో! ఇప్పు డేమిటిచెయ్యటం? ఇంటికి వెళ్ళిన తర్వాత ఏమిటి చెప్పటం? పోనీ, చెప్పకుండా ఈ రాత్రికి మాత్రం దాచగలం. మరి మర్నాడైనా చెప్పాల్సిందేగా. ఎలా చెప్పటం! చెప్తే, "సిగ్గులేక యింకా చెప్పొస్తున్నావా" అని తిడితే ఎలా పడటం? ఇంతవఱకు నాన్నగారు నాకు బుద్ధితెలిసిన తర్వాత నన్నెప్పుడూ తిట్టలేదు. కొట్టటం అంతకన్నా లేదు. పోనీ ఇంతవఱకు పోయిన పెన్నులలో ఇదొకటి అని అనుకొందా మంటే ఎలా అనుకోవడం. వాటికీ దీనికి సామ్యమేమిటి! దీని ఖరీదులో అవి ఆరోవంతయినా వుండవు. అందంలో వందో వంతయినా వుండవు. మరేం చెయ్యాలి! చెప్పడమా, చెప్పక పోవడమా! చెప్పేస్తాను. నిజం చెప్తే ఆయన సాధారణంగా ఎవర్నీ ఏమనరు. ఒకవేళ తిడ్తే సహించడం ఎలా... ఆ!...ఒక ఆలోచన తట్టుతోంది. ముందర అమ్మతో చెప్తే, మానాన్నగారితో చూడని తిట్టవద్దు అని చెప్తుంది. పోనీ తిడితే నేను వినకుండా తిడ్తారు.

అయిదయింది కదా నాన్నగారు క్లబ్బుకి వెళ్లి వుంటారు, అనుకొని ఇంటికి వెళ్ళాను. నాఅదృష్టంకొద్దీ మానాన్నగారు క్లబ్బుకి వెళ్ళారు. త్వరగా స్నానంచేసి, మా అమ్మని అన్నం వడ్డించమని భోజనం దగ్గఱ కూర్చున్నాను.

"అమ్మా పెన్ను పోయిందే" అని మెల్లిగా అన్నా, కూర మారు వడ్డిస్తున్న మా అమ్మతో.

"నిజంగానా! ఏ పెన్ను" అంది.

"నాన్నగారి ఎఱ్ఱపెన్నే"

"నాన్నగారిదా! ఎలా పోయిందిరా" అంది.

జరిగిందంతా చెప్పాను.

"అంత అజాగ్రత్తగా ఎలా వున్నావురా. మరి మీనాన్నతో ఎలా చెప్తావు" అంది.

"నేను చెప్పనే. నువ్వు చెప్పు, నేను దగ్గఱ లేనప్పుడు" మా అమ్మ నవ్వి వూరుకుంది. ఈసందు చూసుకొని మా చెల్లెలు "వీడెప్పుడూ యింతేనే. ఎప్పుడూ పెన్నో, ఏదో ఒకటి పారేస్తూనే వుంటాడు. మొన్న నిక్షేపంలాంటి వక్తైరూపాయల వుంగరం పారేశాడు. మళ్లీ ఇప్పుడు పాతిక రూపాయల పెన్ను." అంది.

"నువ్వు నోరు ముయ్యవే. నీకెందుకు నాసంగతి" అన్నాను.

"మరి అలా పారేస్తే ఎలాగురా. నువ్విలా పారేస్తూ వుంటే ఎన్నని కొంటారు. ఎంతకాలమని వూరుకుంటారు." అంది కొంచం మందలింపుగా.

"మరి నన్నేం చెయ్యమంటావే నేనేం పారెయ్యాలని పారేశానా. నాకు మటుకు పోయిందని చింత లేదూ" అన్నా కొంచం విచారంతో, ఎప్పుడైనా ఏదైనా పోతే అన్న ధోరణిలోనే. మళ్లీ ఎవ్వరూ మాట్లాడలేదు. నేను భోజనం ముగించుకొని ఆరున్నరకే దోమ తెరలో దూరి ముసుగు పెట్టాను. మానాన్నగారు వేసేచివాట్లు విన కుండా వుండటానికి ఆయన వచ్చే ముందే నిద్రపోవటాని కుప్రక్రమించాను. నిద్ర వస్తుంది మళ్లీ మెలకువ వస్తుంది. మళ్లీ కునుకు పట్టుంది. మళ్లీ మెలకువ వస్తుంది. ఎందుకు? మళ్లీ నిద్రపోవడానికే. ఎలాగయితే నేం చివరికి, మానాన్నగారు వచ్చేలోపుగా, మధ్యాహ్నం నిద్రపోక పోవటం వల్ల నిద్రాదేవే గెలిచింది.

ప్రొద్దున్నే మామూలుకంటె ఒకగంట ముందుగా నిద్రలేచాను. మాఅమ్మ "రాత్రి ఏగుణాన వున్నారో గాని ఏం తిట్టలేదు" అంది. నాకు ఆశ్చర్యం వేసింది. పోనీ నామ మాత్రంగానైనా చివాట్లు వేయకూడదా! కాని వేయలేదు.

ఆ మర్నాడు మా రిజల్ట్సు వచ్చాయి. నేను ప్యాసయ్యాను. ఆరోజల్లా మిత్రులకు టీపార్టీ, సినిమాకి వెళ్లటం, ఓడిపోయిన వాళ్లని ఓదార్చటంతోనే సరి పోయింది. ఆరోజు, భోజనాల సమయంలో తప్ప మిగతా సమయమంతా మిత్రులతో గడిపాను. ఆ సందట్లో నాకూ పెన్ను పోయిందన్న చింతే లేకపోయింది. నావుత్సాహం చెడగొట్టట మెందుకులే అనుకొని ఆవిషయం ఎవ్వరూ ప్రస్తావించలేదు. ఆఒక్కరోజే అంత ఉత్సాహం. మర్నాడు నుండి మళ్లీ మామూలే.

నాకు బయట ఎంతసంతోషంగా వుందో మాఇంట్లో కూడ అంత సంతోషంగా వుంది. నేను ప్యాసయినందు కొక్కదానికే కాదు మానాన్నగారికి తహసీల్దారు నుండి ఎ. ఎఫ్. సి. ఎమ్. (అసిస్టెంట్ ఫస్ట్‌క్లాస్ మాజిస్ట్రేట్)కు ప్రమోషన్ అయింది.

మర్నాడు నేను నాఫ్రెండ్సుకి వుత్తరాలు వ్రాస్తుంటే మానాన్నగారు బజారునుంచి అప్పుడేవచ్చారు "పాపా! ఒకసారి ఇటురా" అని లోపలినుండి పిలుపు వచ్చింది. (మాఇంట్లో వాళ్లందరూ చిన్నప్పట్నుండి నన్ను "పాప" అని పిలుస్తారు.) బహుశ పెన్ను పోయినందుకు ఏమన్నా తిడతారేమో ననుకొని భయపడుతూ వెళ్లాను.

"రా! భయపడతావేం: కొప్ప డ్లే పెన్ను పారేసినందుకు" అంది మా అమ్మ.

"ఇదిగో నువ్వు ప్యాసయినందుకు ఈ వుంగరం, కాలేజీలో చేరిన తర్వాత వ్రాసికొనేందుకు ఈపెన్ను" అని నాఉక్కిరి బిక్కిరి మధ్య ఒక ఎఱ్ఱరాయి వుంగరం, పార్కరు పెన్ను నా చేతిలో పెట్టారు మానాన్నగారు. "కాని ఇవి గనక పారేసు కొంటే మళ్లీ ఇంటర్మీడియేటు ప్యాసయ్యేదాకా కొనేది లేదు" అంది వుక్రోషం పట్టలేక మా చెల్లి.

రాత్రి మా అమ్మ భోజనాల దగ్గర చెప్పింది, నాన్నగారు నన్ను కేకవేయ పోవడానికి కారణం.

"నాన్నగారు రోజూ వాడుకునే వస్తువు లేవయినా పోయినప్పుడు ఆయనకేదో మంచి జరుగుతుంది. ఒకసారి మద్రాసు వెళ్తుంటే రైలులో ఎవడో కళ్లజోడు కొట్టేశాడు. అప్పుడాయనకు డిప్యూటీ తహశిల్‌దారు నుండి తహశిల్దారుకు ప్రమోషనయ్యింది. మరోసారి మనీపర్సు కొట్టేస్తే ఎక్కడో దూరపు వూరునుండి మనమున్న వూరికి ట్రాన్సఫరు చేశారు. మళ్లీ ఇప్పుడిది." అంది.

(53-వ పేజీచూడండి)

ఫ్రెండ్‌తో కలిసి ఏకాంత విహారాలు చేస్తుంది. కనుక నిర్మాతల సందేశం మొదట్లోనే జయప్రదంగా ఖూనీ చేయబడుతుంది.

ఇక దాన్ని బ్రతికించుకు రావడానికి దర్శకుడు చేసే ప్రయత్నాలే కథాశరీరంగా ఏర్పడి రెండు గంటలసేపు ప్రేక్షకులకు "వినోదం" కల్పిస్తాయి. అంతవరకూ ఆంగ్లో ఇండియన్ నాగరికతను ప్రదర్శించిన భారతీయ యువతి కథానాయకుడితో పెళ్ళి కాగానే ఎక్కడలేని సిగ్గు నభినయిస్తూ, ఉన్నట్లుండి "ఉత్తమా ఇల్లాలు"గా మారిపోతుంది.

నాయిక పేరు కామిని (నర్గిస్.) నాయకుని పేరు రాజ్ (అంటే, రాజ్ కపూర్ అని వేరే చెప్పనవసరం లేదు!) వీరిద్దరూ అదివరకే ప్రేయసీప్రియులు. తల్లిదండ్రులు వీరికి పెళ్ళి చేస్తారు. రాజ్ మిత్రుడొకడు చదువుకున్న యువతితో సంసారం సుఖంగా నడవడం కష్టమని రాజ్‌తో వాదిస్తాడు. రాజ్ అది అబద్ధమంటాడు. తన మాట ఋజువు చేయడంకోసం గాను, రాజ్ పెళ్లయిన వెంటనే పిచ్చివాడుగా నటించడం మొదలెడతాడు. రాజ్ తండ్రి పిచ్చివాణ్ణి ఇంట్లో ఉంచడం ఇష్టంలేక అతణ్ణి పిచ్చాసుపత్రికి పంపించేస్తాడు. అతడు పిచ్చాసుపత్రిలో ఉన్న కాలంలో రాజ్ తండ్రి తప్ప మిగతా వారంతా కామినిని నిరాదరణతో చూస్తూ, చివరికి ఆమె శీలం మంచిది కాదని ఇంట్లోనుంచి వెళ్లగొడతారు. ఆమె అసహాయస్థితిని ఆసరా చేసుకుని మొదట రాజ్‌తో వాదించిన మిత్రుడు ఆమెను చెరచబోయి పరాభూతుడవుతాడు. తన భార్య సత్ప్రవర్తన తెలిసి రాజ్ పిచ్చాసుపత్రినుండి తిరిగివచ్చి ఆమెను స్వీకరిస్తాడు. రాజ్ ఇంట్లోవాళ్లు కూడా కామినిని బాధించినందుకు పశ్చాత్తాపపడతారు.

పిచ్చాసుపత్రి దృశ్యాలు విస్తారంగా చూపబడ్డాయి. ఇవన్నీ ప్రేక్షకులకు వినోదదాయకాలుగా ఉంటాయని నిర్మాతల భావన. కపట ఉన్మాదుడుగా నటించిన రాజ్ కపూర్ తనకు అర్హమైనపాత్రనే ధరించాడు.

సినిమాల్లోకి కొత్తరకం ప్రేమను దిగుమతి చేసిన పేరు రాజ్ కపూర్ చాలకాలం క్రితమే సంపాదించుకున్నాడు. ఈ పేరు పోగొట్టుకోకుండా ఉండేందుకు రాజ్ కపూర్ యథాప్రకారంగా నర్గిస్ జాటు పట్టుకు లాగడం వగైరా "ప్రేమ" చేష్టలు అభినయం చేశాడు.

## నాగయ్యగారి "రామదాసు"

చిత్తూరు వి. నాగయ్యగారు భద్రాచల రామదాసు జీవిత కథను చలనచిత్రంగా నిర్మించబోతున్నారని తెలుస్తోంది. భక్తుల పాత్రలు నటించడంలో సిద్ధహస్తులైన నాగయ్యగారు రామదాసుగా నటిస్తారు. ఆయనే డైరక్టు చేస్తారు. తతిమా పాత్రధారులవిషయం ఇంకా తేలలేదు. సముద్రాలవారు రచన చేస్తారని తెలుస్తోంది.

రామదాసుకథ 1933 లో రెండు వేర్వేరు చిత్రాలుగా తెలుగు తెరమీదికి ఎక్కినది. ఒకటి ఇంపీరియల్ వారిది, మరొకటి ఈస్టిండియా వారిది. నాగయ్యగారి చిత్రం మూడవదవుతుంది.

*  *  *

అమ్మ కొడితే నాన్న వద్దకూ, నాన్న కొడితే అమ్మవద్దకూ పిల్లవాడు తిరిగినట్టు, మన తెలుగు నిర్మాతలు సాంఘికాలలో అపజయం పొందితే సాంఘికేతర చిత్రాలకూ, సాంఘికేతర చిత్రాలు అపజయం పొందితే సాంఘికాలకూ మొగ్గుతున్నారు. గడిచిన రెండేళ్లలో కంటె ఎక్కువ సాంఘికేతర చిత్రాలు ఇప్పుడు నిర్మాణంలో ఉన్నాయి. వీటిలో కొన్ని ఇదివరలో తీయబడినవే కూడాను.

భరణీవారి "విప్రనారాయణ," రాజరాజేశ్వరీవారి "సక్కుబాయి," నాగయ్యగారు తీయబోయే "రామదాసు" ప్రతిభావారి "శచుక్క" సాహిణీవారి "సందేశం" అంజలీవారి "అనార్కలీ," ఇవి తయారవుతున్న సాంఘికేతర చిత్రాల్లో కొన్ని మాత్రమే. ★

## గ్రంథస్వీకారము

**అభాగ్యుడు:**—రచన: శ్రీ శారద & కోకిలకుమార్. వెల 0-8-0; ప్రతులకు - జి. వి. ఎస్. కళామందిర్, పేరాల బజార్, తెనాలి.

ఈ చిన్న పుస్తకంలో రెండు నాటికలున్నాయి. అభాగ్యుడు వ్రాసినవారు 'శారద.' (అవును, మీ ఊహ నిజమే. 'మంచీ-చెడు' వ్రాస్తున్న 'శారదే.') ఇందులో ఇతివృత్తం బాగా బీదస్థితిలో ఉన్న సంసారానికి సంబంధించినది. చావుకీ బతుక్కీ తేడాలేకుండా చేస్తున్న నేటి దారిద్ర్యసమస్య చుట్టూరా అనేకులు రచయితలు కథలూ, కావ్యాలూ, నాటికలు అల్లుతున్నారు. వాటిలో ఈ నాటిక ఒకటి.

రెండో నాటిక 'సుందరి.' దీని రచయిత కె. కోకిలకుమార్. ముగ్గురు స్నేహితులు ఒక అమ్మాయిని, ఆ అమ్మాయికి పెళ్లయిందని తెలియక 'లౌ' చేస్తారు. ఆ అమ్మాయి భర్త కనబడగానే పిక్కబలం చూపిస్తారు. ఈ నాటికలో పాత్రల మనస్తత్వంకంటె, వాటిని సృష్టించిన రచయిత మనస్తత్వం ఎక్కువ బయటపడుతున్నది.

**విశ్వశాంతి:**—రచయిత శ్రీ పురాణపండ; వెల 0-8-0; ప్రతులకు - తరుణసాహితి, ఆలమూరు, తూ. గో. జిల్లా.

శివునికీ, దక్షప్రజాపతికీ వైరం, దక్షాధ్వరవిధ్వంసం, పార్వతీ పరమేశ్వరుల వివాహం, కుమారసంభవం మొదలైనపురాణ కథలు కొన్ని ప్రకరణాలలో సంగ్రహంగా రచింపబడినవి. వచనశైలి బాగున్నది.

**రాధ:**—ఖండకావ్యము; కవి పోదూరి భోగరాజు; వెల 1-8-0; ప్రతులకు—వి. ఆర్. కె. పబ్లికేషన్సు, ఏలూరు.

ఉద్ధవుని ఆహ్వానం అంగీకరించి, సాయంత్రానికి తిరిగివస్తానని రాధకు మాటఇచ్చి, కృష్ణుడు వెళ్ళిపోతాడు. తనను కేవలం ప్రియుడుగా భావిస్తున్న రాధకు విరహం ద్వారా భక్తిభావం కలిగించే ఉద్దేశ్యంతో కృష్ణుడు కొన్ని నెలలపాటు రాధకు దూరంగా ఉంటాడు. రాధ విరహంలో కుమిలిపోతూ, చివరకు ధ్యానమార్గంద్వారా కృష్ణుణ్ణి తిరిగి సందర్శించ గలుగుతుంది. ఈ ఇతివృత్తాన్ని అడ్డం పెట్టుకొని, కవి రాధా విరహ వేదనను వర్ణించారు. శైలి సరళమై, హృద్యమై ఉన్నది.

**12 టిస్యూ ఔషధములు:**—డా॥ ష్యూస్లర్ మహాశయునిచే కనిపెట్టబడిన టిస్యూ ఔషధపద్ధతిపై డా॥ బోరిక్, డా॥ డివే రచించిన పుస్తకమునకు తెలుగు అనువాదం; అనువాదకర్త వేమవరపు వెంకటరమణశర్మ; వెల 5-0-0; దొరకుచోటు: కొత్తపేట, తూర్పు గోదావరి జిల్లా. ★

## ఎర్ర పెన్ను

(49-వ పేజీ తరువాయి)

నాకు చాలా ఆశ్చర్యం వేసింది.

"ఓరే అన్నాయ్! మళ్లీ ఇది కూడ అలాగే పారెయ్యరా, మళ్లీ ఏదన్నా ప్రమాదను వస్తుందేమో" అంది నవ్వుతూ మా చెల్లి.

"అదేలాగ అవి వాడివిగా. అవి గనక పోగొట్టుకొంటే గిట్టినా యింక కొని పెట్టేది లేదు" అంది అమ్మ. ★